
మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

## సీఎంకు క్షమాపణ చెప్పాలి

**ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 18 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని తాడూర్ మండలం ఇంద్రకల్ గ్రామంలో రైతు రుణమాఫీ సందర్భంగా రైతు వేధిక వద్ద ఏర్పాటు చేసిన పాలాభిషేకం కార్యక్రమానికి ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రాహుల్‌గాంధీ మరియు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గడువులోగా రూ.2లక్షల రుణమాఫీని అమలు చేసి తీరుతామన్నారు. లక్ష రూ॥ల రుణమాఫీకి సంబంధించిన నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. 6 గ్యారెంటీల్లో 4 గ్యారెంటీలను అమలు చేస్తుంటే విపక్షాలు తట్టుకోలేక రైతు రుణమాఫీపై విమర్శలు చేశారని, వారంతా ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేసే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

## ట్విట్టర్ టిల్లు, హరీష్ బుద్ధి తెచ్చుకోండి

**ఇంకా సొల్లు కబుర్లు చెబితే ప్రజలే తరిమేస్తారు**

**ఇచ్చిన మాట ప్రకారమే రుణమాఫీ అమలుః ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**



**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 18 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ నాయకులు ఇకనైనా మారండని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి ప్రసారమైన హన్వాడ మండల కేంద్రంలోని టంకర రైతు వేదిక దగ్గర రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టివిలో వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజు 5 గ్యారంటీలతో పాటు అతి కష్టమైన అతి ముఖ్యమైన రైతు రుణమాఫీ గ్యారంటీని కూడా అమలు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకులు ముఖ్యంగా కెటిఆర్, హరీష్‌రావుకు మెదడు, మోకాళ్లలోకి పోయిందని అందరికి తెలుసని ఆయన అన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటి రోజ నుంచే హామీలు అమలు ఎక్కడ అంటూ సన్నాయి రాగాలు తీసింద్రని, ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఒక్కొక్క హామీని అమలు చేసుకుంటూ పోతుందని ఆయన స్పష్టం చేశారు. పది సంవత్సరాల కాలంలో ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పుచేసి, ఏడువేల కోట్ల రూపాయల వడ్డీ కట్టేటట్లు చేసింది. సరిపోదనట్లు, గ్యారంటీలను ఎప్పుడు అమలు చేస్తారని ట్విట్టర్‌టిల్లు హరీష్‌రావు ఒకవైపు మీడియా మాధ్యమాలలో చేసిన వీరందరం అంతా ఇంతా కాదని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోండని ఆయన అన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి, మొదటి విడతను ఈ రోజు అమలు చేసిందని, అలాగే ఆడపిల్లలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్ అమలు చేస్తున్నామని,రూ.పది లక్షల ఆరోగ్యశ్రీని అమలు చేస్తూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు సొల్లు కబుర్లు చెప్పుకుంటూ పోతే ప్రజలే తరిమివేసే రోజులు వస్తాయని ఆయన హెచ్చరించారు. బుద్ధి మార్చుకుని నిర్ణయాత్మకమైన ప్రతిపక్షంగా సలహాలు ఇవ్వడం అంతేగాని, ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నం చేయకండంటూ హితబోధ చేశారు. హరీష్‌రావు రాజీనామా చేయాల్సిన అవసరం లేదని, రాజకీయ సన్యాసం తీసుకుంటే సరిపోతుందని ఆయన సూచించారు. మీ లాంటి దౌర్భాగ్యులు తెలంగాణ రాష్ట్రానికి అక్కర్లేదని, మీశకం ముగిసిపోయిందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏ మంచి పని చేసినా ప్రజల్లో గందరగోళం సృష్టించడం, వెలికి చేష్టలు చేయడం ఇవన్ని కూడా ప్రజలు గమనిస్తున్నారని, ప్రజలు ఖచ్చితంగా మీకు ఈ రోజు గుణపాఠం కావాలని గౌరవ ముఖ్యమంత్రి సెలవిచ్చారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, ఎన్‌పి వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహెందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, బెక్కరి అనిత, మధుసూదన్‌రెడ్డి, మారేపల్లి సురెందర్‌రెడ్డి, బుద్ధారం సుధాకర్‌రెడ్డి, నవనీత నర్సింహులు, మహబూబ్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, వేముల కృష్ణయ్య, యాదిరెడ్డి, రఘుపతిరెడ్డి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చినం రైతు ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ

- సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



**వనపర్తి టౌన్, జులై 18 ప్రభాతవార్త:** రైతులకు ఏకకాలంలో రూ.లక్ష వరకు రైతులకు రుణమాఫీ చేయడంపై వనపర్తి పట్టణం రాజీవ్ చౌక్ దగ్గర వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు రెండు లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని ఇచ్చిన హామీ మేరకు రేవంత్‌రెడ్డి మంత్రిమండలి క్యాబినెట్ మీటింగ్‌లో బిల్లుకు ఆమోదం తెలిపి రూ.31 వేల కోట్లు కేటాయించి 40లక్షల రైతులకు లబ్ధి పొందే విధంగా రుణమాఫీ చేయడం జరుగుతందని తెలిపారు. గురువారం సాయంత్రం అన్ని మండల కేంద్రాల్లో రైతు వేదికల వద్ద వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రేవంత్‌రెడ్డి రైతులతో ముచ్చటించారు. నెలాఖరుకు లక్ష యాభై వేలు ఋణమాఫీ చేయడం జరుగుతున్నదన్నారు. వచ్చే నెల ఆగష్టు 15 వరకు రెండు లక్షలు ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. సీఎం నిర్ణయాన్ని హర్షిస్తూ వనపర్తి పట్టణ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఓబిసి సెల్ అధ్యక్షులు కోట్ల రవి, ఫిషరీస్ చైర్మన్ నందిమల్ల యాదయ్య, కమ్మర్ మియా, మాజీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, సమద్ , రాగి వేణు, చీర్ల జనార్ధన్, అక్తర్, వేనాచారి, నారాయణ, బాబా, కౌన్సిలర్ పద్మపరుశరాం, దివాకర్, రోహిత్, అబ్దుల్లా, దాసరాజుల భాస్కర్, జానకి రాముడు, జానంపేట నాగరాజు, ఎల్లయ్య, సంజీవ్ సాగర్, వెంకటేశ్వర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, గోవర్ధన్, నందిమల్ల రాములు, గడ్డం వినోద్, ననసింహ, అసిఫ్, దిలిప్, మసికొండ, సిరివాటి సురేష్ కుమార్, రాము, మహేష్, చరణ్, సందీప్, రాంజీ, విజయ్, శివ, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు

**గద్వాల జిల్లాలో 23,548 రైతు కుటుంబాలకు**

**రూ.144 కోట్ల రుణమాఫీ : జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్**



**గద్వాల ప్రతినిధి, జులై 18 ప్రభాతవార్త:** రైతు రుణమాఫీ పథకంపై తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ, సహకార శాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే రైతు రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో 27,398 మంది రైతులు, 23,548 రైతు కుటుంబాలకు రూ.144 కోట్ల రుణమాఫీ వర్తిస్తుందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు 2018 డిసెంబర్ 12, లేదా ఆ తరువాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు 9డిసెంబర్ 2023 తేది నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రేషన్ కార్డు లేని వారికి కూడా పథకం వర్తిస్తుందన్నారు. మొదటి విడతగా లక్ష వరకు, రెండవ విడతలో మరో లక్ష వరకు దశల వారీగా రుణమాఫీ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్ధిదారుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని తెలిపారు. రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి సహకరించాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, డిసిఓ ప్రసాద్‌రావు, ఎల్డిఎం అయ్యపురెడ్డి, బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి

**సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి**



మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 18 ప్రభాతవార్త : నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధికారుల సమావేశంలో సమీక్షించారు. ఈ పనులలో వేగం పెంచాలని, ప్రాజెక్టు పురోగతిపై ఇకనుంచి ప్రతి నాలుగు వారాలకోసారి సమీక్షిస్తానని చెప్పారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కొడంగల్‌లో ఫిష్ మార్కెట్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మద్దూరు రెసిడెన్షియల్ క్యాంపస్ నిర్మాణంపై వివరాలను తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు.

# ఖాతాల్లోకి రుణమాఫీ డబ్బులు

- రుణమాఫీ డబ్బులు రైతులకు చెల్లించాలి
- బ్యాంకు అధికారులకు కలెక్టర్ విజయేంద్రిబోయి ఆదేశం
- తొలి విడతలో 39,380 రైతుల ఖాతాల్లో రూ. 211 కోట్లు జమ

**మహబూబ్‌నగ్ బ్యూరో,జులై 18 ప్రభాతవార్త :** రైతుల రుణమాఫీకి సంబంధించిన డబ్బులను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని బ్యాంకు అధికారులను కలెక్టర్ విజయేంద్రిబోయి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు రైతు రుణమాఫీ తొలి విడతలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 39,380రైతుల ఖాతాల్లో రూ. 211 కోట్లు జమవుతాయని తెలిపారు. ఈ పథకం ద్వారా 37,372 కుటుంబాలు రుణ విముక్తులు అవుతారని ఆమె చెప్పారు. రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇచ్చి వారి పెట్టుబడికి సహాయం చేయాలని వారు బ్యాంక్ అధికారులను ఆదేశించారు. రుణమాఫీ డబ్బులు ఇతరుల ఖాతాలో జమ చేయరాదని, రైతుల ఇతర ఖాతాలో జమ చేయరాదని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం ఇందిరమ్మ మహిళా శక్తికి చెందిన అన్ని పథకాలకు రుణాలు ఇవ్వాలని కలెక్టర్ బ్యాంకు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల అదనపు కలెక్టర్‌లు శివేంద్రప్రతాప్, మయాంక్ మిట్టల్, ఎల్‌డిఎంలు కల్వ భాస్కర్, విజయ్‌కుమార్, వ్యవసాయాధికారి వెంకటేష్, డిఆర్‌డిఓ, ఎపిడి బోజప్ప, బ్యాంక్ అధికారులు నర్మద, రవికిశోర్‌రెడ్డి, మురళి కృష్ణ, ప్రసాద్ కంట్రోలర్ పాల్గొన్నారు.

### 100 శాతం రుణమాఫీ అమలు చేసే అధికారులకు ప్రత్యేక సన్మానం

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 18 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టపర్చడానికి వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమాన్ని మెరుగుపర్చడానికి పంట రుణాల మాఫీని ఒక అత్యవసర పెట్టుబడిగా గుర్తించి రైతులపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతుల పంట రుణమాఫీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, జిల్లాలో అర్హులైన ప్రతి రైతు ఖాతాల్లో నేరుగా ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ డబ్బులు జమ చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ బ్యాంకర్లను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకం అమలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో గురువారం బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ 2018 డిసెంబర్ 12న లేదా ఆ తర్వాత మంజూరైన లేక రెన్యూవల్ అయిన రుణాలకు, తేదీ:09-12-2023 నాటికి రూ.2లక్షల బకాయి ఉన్న పంట రుణాలకు ఆగస్టు 15లోగా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లాలోని అర్హులైన రైతులందరికి రూ.1లక్ష లోపు రుణాలు 46,780 రైతులకు మాఫీ చేయనున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ వెల్లడించారు. ప్రభుత్వం అందించే రుణమాఫీ డబ్బులను నేరుగా లబ్దిదారులైన ఖాతాలోకి డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నేటి సాయంత్రం వరకు రూ.1లక్ష వరకు ఉన్న బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లోకి విడుదల చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎవరైన రైతులకు రుణమాఫీ డబ్బులు విడుదల కాకుంటే ఆ సమస్యలను రైతులు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

తెలుసుకునేందుకు మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయాల్లో ప్రత్యేక రుణమాఫీ ఫిర్యాదుల విభాగాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకులకు వచ్చే రైతులను బ్యాంకర్లు ఇబ్బందులు పెట్టకుండా వారి సమస్యను సావధానంగా విని బ్యాంకుల్లో సమస్య ఉంటే వెంటనే పరిష్కరించాలని లేదా మండల వ్యవసాయాధికారి రైతులతో మాట్లాడాలని స్నేహపూర్వకంగా రైతులకు తెలియపర్చాలని కలెక్టర్ సూచించారు. 100 శాతం రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆగస్టు 15వ తేదీ నాటి వరకు రూ.2లక్షల రుణమాఫీ పూర్తి అవుతుందని, అప్పటి వరకు రైతుల నుంచి వచ్చే ఫిర్యాదుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు బ్యాంకులు, వ్యవసాయ అధికారి కార్యాలయాలకు వెళ్లి వారి సమస్యలను మంచి వాతావరణంలో పరిష్కరించుకున్నామని, రైతులు చెప్పే సమాచారాన్ని సేకరిస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు ఉన్నారు.

### వనపర్తి జిల్లాలో 28,408 మందికి రుణమాఫీ : కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి ప్రతినిధి, జులై 18 ప్రభాతవార్త :** వనపర్తిలో రుణమాఫీకి సంబంధించి వనపర్తి జిల్లాలో 28408 మంది రైఉకు రుణమాఫీ పథకం వర్తిస్తుందని వనపర్తి జిల్లా కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. ఈమేరకు గురువారం వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకు అధికారులతో సమావేశం బుధవారం వనపర్తి ఐడిఓసి మీటింగ్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ 9వరకు రూ. 2 లక్షల వరకు పంట రుణమాఫీకి అర్హులుగా గర్తిస్తుందని తెలిపారు. పథకం గురించి రైతుల సందేహాలకు ఇబ్బందులను పరిష్కరించదానికి వ్యవసాయ శాఖ ద్వారా ఒక కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు.





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, పాల్గొన్న వ్యవసాయ శాఖ అధికారులు

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

**డీఎస్సీ ఫలితాల అనంతరం ఖాళీలను భర్తీ చేస్తాంః మంత్రి జూపల్లి కృష్ణారావు**



మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**చిన్నంబావి,జులై 18 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సీఎం రేవం త్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యా బోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూపు తీసుకువచ్చిందని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం చిన్నంబావి మండలం వెలటూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో రూ. 14.75 లక్షల వ్యయంతో నూత నంగా నిర్మించిన అమ్మ ఆదర్శ పాఠశాల భవనాన్ని మంత్రి జూపల్లి అభినందించారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణా రావు పాఠశాల విద్యార్థులతో, వారి తల్లిదండ్రులతో మాట్లా డారు. విద్యాబోధన ఎలా ఉందని, మధ్యాహ్న భోజనం బాగుంటుందా? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చక్క గా పాఠాలు విని మంచి మార్కులు సాధించాలని సూచిం చారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో సీఎస్ఆర్ ఫండ్స్‌తో అనేక పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశానని మంత్రి చెప్పారు. వెలటూర్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్‌లో వసతుల కల్పనకు రూ. 25 లక్షలు కేటాయిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అలాగే అయ్యవారిపల్లి ప్రభుత్వ పాఠశాలకు రూ.15 లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లుగా మంత్రి తెలిపారు. మండల పరిధిలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను డీఎస్సీ అనంతరం పూర్తిస్థాయిలో భర్తీ చేస్తామని అన్నారు. గ్రామాలలో తల్లిదండ్రులు, తమ పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి పర్యవేక్షణ పెంచటం ద్వారా బడిలో చేరే పిల్లల సంఖ్య కూడా పెరుగుతుందని అన్నారు. ప్రైవేట్ బడి మోజును తగ్గించి నాణ్యమైన విద్యనందించే ప్రభుత్వ పాఠశాలల వైపు పిల్లలను చేర్పించేందుకు స్వయం సహాయక సంఘాలు, గ్రామ యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కెఎంఆర్ ట్రస్టు చైర్మన్ కళ్యాణ్‌కుమార్ కృషి అభినందనీయమన్నారు. అనంతరం కొత్త కళ్యాణ్‌కుమార్‌ను అభినందించి ప్రశంసించారు. చిన్నంబావిలో రూ.31 లక్షలతో నిర్మించిన మండల ఎంఆర్సీ భవ నాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈఓ గోవింద రాజు లు,ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, హెచ్ఎంలు శివరాము లు, గణేష్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు కొత్త కళ్యాణ్ కు మార్, బీచుపల్లి యాదవ్, రామచంద్రారెడ్డి, తేజరెడ్డి, రంజి త్‌కుమార్, సురెందర్‌సింగ్, సింగిల్‌విండో చైర్మన్ నర సింహారెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

## తొలిరోజు 81గైర్హాజరు

- ఉమ్మడి జిల్లాలో రెండు కేంద్రాల్లో డీఎస్సీ పరీక్ష
- 728మంది అభ్యర్థులకుగానూ 647మంది హాజరు
- కేంద్రాలను తనిఖీ చేసిన డీఈవో రవీందర్



**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 18, ప్రభాతవార్తః** డీఎస్సీ పరీక్ష తొలిరోజు ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష నిర్వహణకు విద్యాశాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. షిఫ్ట్ -1లో ఉదయం నిర్వహించిన పరీక్షకు సంబంధించి మహబూబ్‌నగర్ అభ్యర్థులకు సోషల్ స్టడీస్, జోగుళాంబ గద్వాల జిల్లా అభ్యర్థులకు ఫిజికల్ సైన్స్, సోషల్ స్టడీస్, నారాయణపేట జిల్లాకు సంబంధించి ఫిజికల్ సైన్స్ అభ్యర్థులకు పరీక్ష నిర్వహించారు. షిఫ్ట్ -2లో మహబూబ్‌నగర్, జోగుళాంబ గద్వాల, నారాయణపేట జిల్లాలకు సంబంధించిన అభ్యర్థులకు ఫిజికల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహించడం జరిగింది. షిఫ్ట్ -1లో, ఉమ్మడి జిల్లాలో ఉమ్మడి జిల్లాలో కేవలం రెండు కేంద్రాలు ఏర్పాటు చేయగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్‌పల్లి వద్ద ఉన్న ఫాతిమా విద్యాలయంలో తొలి రోజు 42మంది, ధర్మాపూర్ వద్ద ఉన్న జేపీఎన్‌సీఈలో 39మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. మొత్తం 728మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 647మంది హాజరుకాగా 81మంది గైర్హాజరయ్యారు. రెండు కేంద్రాల్లో కలిపి ఉదయం సెషన్‌లో 40మంది, మధ్యాహ్నం సెషన్‌లో 41మంది గైర్హాజరైనట్లు అధికారులు వెల్లడించారు. ఈమేరకు పరీక్షా కేంద్రాలను కేంద్రాలను తనిఖీ చేసిన డీఈవో రవీందర్ తనిఖీ చేశారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి ఎస్పీ జానకీ ధరావత్ ఆధ్వర్యంలో కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

## తుమ్మిళ్ల కింద 3రిజర్వాయర్లు నిర్మిస్తాం

**మల్లమ్మ కుంట నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకుంటుంది:మాజీ ఎమ్మెల్యే సంపత్**

**ఇటిక్యాల, జులై 18 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలోని ఆర్డీఎస్ ప్రాజెక్టు ద్వారా చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవడం జరుగుతుందని అలాగే తుమ్మిల ఎత్తిపోతల పథకం కింద మూడు రిజర్వాయర్లను నిర్మించి రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించి ఆదుకుంటామని, మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి భూములు ఇచ్చే రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందేలా చూస్తామని ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ రైతులకు హామీ ఇచ్చారు. గురువారం వడ్డేపల్లి మండలం తనగల గ్రామ సమీపంలో నిర్మించే మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణ ప్రాంతాన్ని ఆర్డీఎస్ ప్రాజెక్టు మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి, ఆర్డీఎస్ ప్రాజెక్టు ఇంజనీర్లతో అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణ ప్రాంత భూములను పరిశీలించారు. అలాగే మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణానికి భూములు ఇచ్చే రైతులతో సమావేశం నిర్వహించారు. మల్లమ్మకుంట -మిగతా 4లో



రిజర్వాయర్ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

# రైతు రాజ్యం మళ్లీ వచ్చింది

## ప్రతి రైతు కళ్లల్లో ఆనందం తెచ్చింది



వీడియో కాన్ఫరెన్సు లో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, కొంకల గ్రామ రైతులు

**ఇటిక్యాల జులై 18 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుని రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తుందని నేడు ఒకే సారి ఒక లక్ష రూపాయలు రుణమాఫీ చేసిందని కొద్దిరోజుల్లోనే రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసి రైతులను రాజును చేస్తుందని ఏఐసిసి కార్యదర్శి అల్లంపూరు మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ రైతులకు సూచించారు. బుధవారం రాష్ట్రం లోని రైతులందరికి ఏక కాలంలో ఒక లక్ష రూపాయల రుణమాఫీ చేసి కార్యక్రమం ముఖ్యమంత్రి చేపడుతుండగా అలంపూర్ నియోజకవర్గం లోని కొంకల గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులతో మాట్లాడటం కోసం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సులో రైతులతో కలిసి ఎఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ పాల్గొన్నారు. రైతులకు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వానికి అక్కడి రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూరు మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం రైతులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు ఉన్నారు.

# చారిత్ర్మాతకం రైతు రుణమాఫీ...



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**వెల్దండ, జులై 18 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ డిక్లరేషన్‌లో రైతు రుణమాఫీకి హామీ ఇవ్వడంతో రైతులను రైతు విముక్తి చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషి చేసి నేడు రైతు ఖాతాల్లో రూ. 2లక్షల రుణమాఫీలో భాగంగా మొదటి విడతగా రూ. 1లక్ష, ఆగస్టు 15 లోపు రూ. 2లక్షల రుణమాఫీ చేయడం ఎంతో చారిత్ర్మాతకమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి టపకాయలు కాల్చి సంబురాలు నిర్వహించుకొని సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అదే విధంగా రాచూర్ రైతు వేధిక వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు రుణమాఫీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. రైతులకు రుణవిముక్తితో లబ్ధి కలుగనుందన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని రైతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, నాయకులు పర్వత్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, హమీద్, శేఖర్, పుల్లయ్య, అలీ, నారాయణ, పోలే రాజు, జయరాం, పత్యానాయక్, యాదయ్య, హరికిషన్, వెంకటేష్, గున్నెళ్ల శ్రీనివాస్, రైతులు తదితరులు ఉన్నారు.

# మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఎరువులు దుకాణం ప్రారంభం

**మల్దకల్ జులై 18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం రైతుల కోసం ఎరువుల దుకాణం ప్రారంభమైంది. జోగులాంబ ఉమెన్ ఫార్మర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మన గ్రోమోర్ ఫర్టిలైజర్ అందుబాటులో ఉందని ఎపిఎం నరహరి తెలిపారు. ప్రస్తుతం 290 బస్తాలు ఎరువులు నిల్వ ఉందని కావాల్సిన రైతులు మహిళా సంఘాలు మహిళా రైతులు తీసుకుని పోవాలని ఆయన తెలిపారు. గురువారం రైతులకు పంపిణీ చేశారు. 20 20 13, 28 28 0 సంబంధించిన ఎరువులు ధరలు ప్రకటించారు. 20 20 13 గ్రోమోర్ ధర వెయ్యి 90 రూపాయలు, 28 28 0 ధర 1680 చెల్లించి ఎరువులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు తిమ్మరాజు, జయన్న, సలోమి, రవికుమార్, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి...



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న యూనియన్ సభ్యులు

**కల్వకుర్తి, జులై 18 ప్రభాతవార్త:** ఆశా కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు శివరాములు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు పనిభారం తగ్గించి జాబ్ కార్డు విడుదల చేయాలని, అదే విధంగా అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు 15 రోజులు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అదే విధంగా కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరోగ్య శాఖ మంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. పెరిగే ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, మెడికల్ సెలవులు ఇవ్వాలని, గతంలో మాదిరిగా ప్రతి నెల 2వ తేదీ లోపల వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రసూతి సెలవులు ఇవ్వాలని పారితోషికం లేని పనులను ఆశలతో చేయించవద్దని ప్రభుత్వాన్ని కోరారు. వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి అందించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాఫిక సుల్తానా, పెంటయ్యయాదవ్, యాదమ్మ, కవిత, సుజాత, నిర్మల, మంగమ్మ, అనిత, చంద్రకళ, బాలమణి తదితరులు ఉన్నారు.

# ఆర్‌టీఓ రిటైర్ట్ ఉద్యోగి మృతి..!!


-నివాళులర్పించిన పలువురు ప్రముఖులు..



నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్

**భూత్పూర్, జులై 18, ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణం నాల్గొవార్డు చెందిన బీఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర నాయకుడు మొహ్మద్ సాధిక్ సోదరుడు, ఆర్‌టీఓ మహబూబ్‌నగర్ కార్యాలయంలో పనిచేసిన రిటైర్ట్ డ్రైవర్ మొహ్మద్ ఖాజ(63)గురువారం అనారోగ్యం తో మృతి చెందాడు. సౌమ్యుడైన ఖాజ మృతి పట్ల పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విషయం తెల్సుకున్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ హుటాహుటిన మృతుడి ఇంటికి వెళ్లి ఖాజ భౌతిక కాయం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. చైర్మన్ వెంట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల సత్యనారాయణతో నాయకులు పులగుర్ల మల్లేష్, మొహ్మద్ ఖదీర్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# ఆశా కార్యకర్తలు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**ఇటిక్యాల జులై 18 ప్రభాతవార్త:** ఆశాల కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భోగంగా బుధవారం అల్లంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడుకు అలంపూర్ నియోజకవర్గ ఆశా కార్యకర్తలు వినతిపత్రం సమర్పించారు వినతి పత్రంలో ఆశ వర్కర్ల 15 రోజులగా చేపట్టిప సమ్మె సందర్భంగా ప్రభుత్వం స్పందించి ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేస్తామని రాతపూర్వకంగా ఒప్పందం చేసుకోవడం జరిగిందని అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేస్తామని మేనిఫెస్టో పొందుపరిచిందని ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం 18 వేల రూపాయలు అలాగే ఆశాలకు నిర్వహించే పరీక్షను రద్దు చేయాలని ప్రతినెల 2వ తేదిన జీతాలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పిఎఫ్ సౌకర్యాలు కల్పించి ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని పెండింగులో ఉన్న 6 నెలల ఏరియర్స్ తక్షణం ఇవ్వాలని ఆశాలకు రెస్టు రూములు ఏర్పాటు చేయాలని, యూనిఫామ్ మెడికల్ కిట్టు ఇవ్వాలని వినతిపత్రంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నడిగడ్డలో రైతుల సంబరాలు

గద్వాల పట్టణంలో ఎడ్ల బండ్ల ర్యాలీ చేస్తూ
అంబరాన్నింటిన రైతన్నల సంబరాలు
రైతన్నల కోసం రుణమాఫీ
ఇచ్చి మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం
రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి
సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
చేసిన మాజీ జడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ
గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్య





రైతులనుద్దేశించి మాట్లాడుతున్న మాజీ చైర్మన్ సరిత పక్కన మున్సిపల్ చైర్మన్ కేశవ్

**గద్వాల ప్రతినిధి జులై 18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం జరిగిందని మాజీ జడ్పిచైర్మన్ సరిత, మున్సిపల్ చైర్మన్ కేశవ్‌లు అన్నారు. మొదటి విడతగా 1 లక్షలోపు, ఆగస్టు 15 లోపు మరో లక్ష ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తూ మాట నిలబెట్టుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తు మాట నిలబెట్టుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తు సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి సరిత పాలాభిషేకం చేశారు. గురువారం నాడు గద్వాల పట్టణం పాతబస్టాండు రాజీవ్ సర్కిల్ నందు మున్సిపల్ చైర్మన్ బియస్ కేశవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పిచైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గం ఇంచార్జి సరిత తిరుపతయ్య తో పాటు కౌన్సిలర్స్, గద్వాల టౌన్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు సీనియర్ నాయకులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకుని సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య మాట్లాడుతూ రైతు రాజు, రైతన్నలందరూ బాగుంటేనే మనందరం బాగుంటామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని సోనియాగాంధీ ఆశీస్సులతో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతగా 1 లక్ష లోపు రుణమాఫీకి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు.

సీఎం రేవంత్‌రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలు తరపున రైతాంగం తరపున సరిత తిరుపతయ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కౌన్సిలర్స్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు ఇషాక్, కాంగ్రెస్ పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# రెండవ విడత ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**గద్వాల ప్రతినిధి జులై 18 ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కాలేజీల్లో 2024-25, 2025-26 విద్యా సంవత్సరంలో ఎన్సివిటి ప్యాట్రన్ క్రింద ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ కోర్సులలో మిగిలి ఉన్న సీట్స్ నందు రెండవ విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు దరఖాస్తు తేదిని 21 వరకు పొడిగించినట్లు ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా కన్వీనర్ ఎస్‌వివి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో అడ్మిషన్ కొరకు అందుబాటులో ఉన్న ట్రేడ్స్ వివరాలు ఎలెక్ట్రిషియాన్, ఫిట్టర్, డ్రాఫ్స్ మెన్ సివిల్ , ఎలక్ట్రానిక్స్ మెకానిక్ రెండు సంవత్సరాల కోర్సులు, డిజిల్ మెకానిక్ రెండు సంవత్సరాల కోర్సులు, డిజిల్ మెకానిక్, కోప సంవత్సరం కోర్సులు గల వాని తేది 01.08.2024 నాటికి 14 సంవత్సరాలు నిండి, ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు వెబ్‌సైట్ నందు 100 రూపాయలు దరఖాస్తు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని అప్లికేషన్ తిరస్కరణకు గురి కాకుండా క్రింద తెలిపిన విధంగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అడ్మిషన్ ప్రయోజనాలు, ట్రైనీ వెరిఫికేషన్ కొరకు విద్యార్థులు తప్పనిసరిగా తమ సొంత మొబైల్ ఫోన్ నెంబర్, ఈ మెయిల్ ఐడి మరియు ఆధార్‌కార్డు మాత్రమే ఉపయోగించాలి. ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసేటప్పుడు తప్పనిసరిగా ఎస్ఎస్‌సి మెమో 1 నుండి 10వ తరగతి వరకు చదివిన బోనఫైడ్, కుల ధ్రువీకరణ పత్రాలు అన్నీ ఒరిజినల్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. 2024 లో 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు మాత్రం స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సంతకం చేసిన షార్ట్ మెమో మాత్రమే అప్లోడ్ చేయాలని అదనపు సమాచారం కోసం 9110523925 9885249516 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాహుల్ గాంధీ

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు




పాలాభిషేకం అనంతరం మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**ఇటిక్యాల జులై 18 ప్రభాతవార్త:** ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందని 2022 మే 6న వరంగల్ లో రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారని తెలంగాణ ఇస్తామని చెప్పి ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నారని అలంపూరు యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి మాజీ సర్పంచు జోగులరవి, సీనియర్ నాయకులు లక్ష్మి నారాయణరెడ్డి అన్నారు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామి మేరకు ఒక్క లక్ష రూపాయలు బ్యాంకులలో తీసుకున్న రైతులకు 1 లక్ష రూపాయల రుణమాఫీని చేస్తున్నందున మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ చేయకుండా మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుకొచ్చి నేడు రైతులకు 1 లక్ష రూపాయల రుణమాఫీ చేస్తున్నారని ఈ నెలఖరులో లక్షన్నర రైతులకు రుణమాఫీ ఆగస్టు మొదటి వారంలో 2 లక్షల రుణమాఫీ చేసి రైతులను ఆదుకుని రైతు పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మెడికల్ మద్దిలేటి యాదవ్, నర్సింలు, బజారన్న, ఉమాపతి నాయుడు, లింగరాజు, అంజి తదితరులు ఉన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



సిఎం సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి జులై 18 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మల్దకల్, కేటిదొడ్డి మండలంలోని వివిధ గ్రామానికి చెందిన లబ్దిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. మరియమ్మ భర్త తిమ్మన్నకు చికిత్స నిమిత్తం 24000 రూపాయలు చెక్కును. దుర్గమ్మ భర్త ఆనందమ్మ కు చికిత్స నిమిత్తం 9000 రూపాయల చెక్కును, విశ్వనాథ్ తండ్రి నర్సప్పకు చికిత్స నిమిత్తం 9000 రూపాయల చెక్కును ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దం కృష్ణారెడ్డి, జంబు రామన్ గౌడ్ , సింగిల్ విండో డైరెక్టర్ రఘుకుమార్ శెట్టి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, ప్రవీణ్, కిరణ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేసిన రైతులు



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

**కెటిదొడ్డి, జులై 18 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్, గద్వాల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి సరిత తిరుపతయ్య ఆదేశానుసారం మేరకు కెటిదొడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ముందు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంతన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతగ లక్షలోపు రుణమాఫీకి శ్రీకారం చుట్టారని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కెటి దొడ్డి మండల ప్రజలు, రైతుల తరపున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాత పాళెం ఆనంద్‌గౌడ్, తిరుపతి, గుంతబాయి శ్రీను, పిల్లి శ్రీనివాసులు, చింతలకుంట జనార్ధన్, గువ్వలదిన్నె సిద్ధన్‌గౌడ్, సప్లయ్ ఆంజనేయులు, రాఘవేంద్ర, జంబయ్య, సుల్తాన్‌పురం మాజీ సర్పంచ్ రాజు, ఎర్సన్‌దొడ్డి హనుమంతు, నందిన్నె శ్రీనివాస్, వెంకటేష్, జంగిలప్ప, కె.సురేష్, రైతులు, వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న ఆశాలు

**మక్తల్ టౌన్, జులై 18 ప్రభాతవార్త :** తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ పిలుపులో భాగంగా ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి నియోజకవర్గంలోని యూనియన్ నాయకులు, యూనియన్ గౌరవ అధ్యక్షులు జి. వెంకట్రాం రెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్‌రాజ్, ఆశా వర్కర్లు, యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి. వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఆశా వర్కర్లు తీవ్ర పని భారంతో సతమతమవుతున్నారని కనీస వేతనాలకు నోచుకోవడం లేదని పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తదితర ఎలాంటి హక్కులు లేకుండా ఎట్టికి గురవుతున్న ఆశాలపట్ల సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ ఐక్యంగా మన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహకార కార్యదర్శి గోవిందరాజు మాట్లాడుతూ నిరంకుశంగా వ్యవహరిస్తే ఆశాల ఆగ్రహానికి గురై అధికారం కోల్పోయిందని ఈ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ ఏడు నెలలు గడిచిన వాళ్లు పేర్కొన్న 18 వేల వేతనాన్ని అమలు చేయకపోవడం విచారకరమన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు న్యాయమైనవి ముఖ్యమంత్రితో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, యూనియన్ నాయకులు, జిల్లా నాయకులు గౌరమ్మ, మక్తల్ మండల నాయకులు గోవిందమ్మ, ఇందిర, యశోద, అమీనాబేగం, నర్వ మండల నాయకులు అంజమ్మ, బాలమణి, పద్మమ్మ, సాబర మాగనూరు మండలం నాయకులు శాంతమ్మ, అంజమ్మ, కృష్ణ, మండల నాయకులు అనురాధ, సుమంగళ పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం:యెన్నం




**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 18 ప్రభాతవార్త :** ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం ఆశా వర్కర్ల సమస్యలపై మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో ఆశా వర్కర్లు వినతిపత్రం అందించారు. ఆశా వర్కర్ల సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఒక సమావేశం ఏర్పాటు చేసి మీ సమస్యలను సీఎం దృష్టికి తీసుకుపోతానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు సాధన, యాదమ్మ, పద్మ, సౌజన్యం, సునిత, భాగ్య, మహాలక్ష్మి పాల్గొన్నారు.

## జముఖ్యమంత్రి విడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అల్లంపూర్ ఎమ్మెల్యే



**ఇటిక్యాల జులై 18 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రాష్ట్రంలోని రైతులకు ఒక్క లక్ష రూపాయలు రుణమాఫీని అమలుచేస్తూ ఉండగా రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికలలో మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు .ఎమ్మెల్సీలు జిల్లా కలెక్టర్లు అధికారులు రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు .అందులో భాగంగా ఉండవెల్లి మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన రైతువేదికలో అలంపూర్ ఎమ్మెల్యే సంబంధితశాఖ అధికారులు నాయకులు రైతులతో కలిసి పాల్గొన్నారు .

## వెల్దండ నూతన ఎస్ఐగా కురుమూర్తి



**వెల్దండ, జులై 18 ప్రభాతవార్త:** కోడేరు ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న కురుమూర్తి బదిలీపై గురువారం వెల్దండ ఎస్ఐగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ రవి ఏసీబీకి పట్టుబడటంతో ఆయన స్థానంలో కురుమూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక సీఐ కార్యాలయంలో సీఐ విష్ణువర్ధన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

## కరివెనలో క్షయవ్యాధి శిబిరం..!!



**భూత్పూర్, జులై 18, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం కరివెనలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యాధికారులు, సిబ్బంధి క్షయవ్యాధి శిబిరం నిర్వహించారు. శిబిరంలో మొత్తం 177మంది అనుమానితులకు స్ఫూటం పరీక్షలు, ఎక్స్ రే పరీక్షలు నిర్వహించినట్లు సీహెచ్‌ఓ అయూబ్‌ఖాన్ తెలిపారు, శిబిరాన్ని పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్ ప్రారంభించారని, ఈ కార్యక్రమంలో డాక్టర్ దిలీప్‌కుమార్, హెచ్‌ఏ ప్రమోద్ కుమార్, టీబీ సిబ్బంధి బాల్‌రాజ్ రాజు, దేశ్లీ, శ్రీనివాస్‌తో పాటు ఆశవర్కర్లు పాల్గొన్నట్లు తెలిపారు.

# పెద్దమందడిలో సంబరాలు

**పెద్దమందడి జులై 18 ప్రభాతవార్త :** పెద్దమందడి మండలంలో రుణమాఫీ సంబరాలు మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రైతులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పిటీసీ కొమ్ము వెంకటస్వామి, మాజీ ఎంపీపీ రఘుప్రసాద్, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, జగత్పల్లి గట్టు యాదవ్, సింగల్ విండో డైరెక్టర్ నరేష్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీఎంఆర్ నాయకులు టైలర్ రవి, రాఘవేందర్, రామంజి, హనుమంతు, సూరప్రభాకర్, పుల్లన్న పామిరెడ్డిపల్లి శ్రీశైలం, దొడగుంటపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, తండా నాయకులు ఆంజనేయులు, గట్ల ఖానాపూర్ నాయకులు దామోదర్, మనిగిల్ల రాములు, దొడగుంటపల్లి సుదర్శన్, శేఖర్, వెల్టూరు వివేకానంద, చిలకటోంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, వీరపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, రైతులు రుణామాఫీ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్యే మేఘారెడ్డి, మల్లు రవి, చిన్నారెడ్డి, జూపల్లి కృష్ణారావు చిత్రపటాలకు పాలభిషేకం చేసి, ఆనందోత్స వాలతో టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## ఎస్.హెచ్.జి బ్యాంక్ లింకేజి పైన సమీక్షా సమావేశము

**వనపర్తి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్**



**వనపర్తి ప్రతినిధి జులై 18 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎస్.హెచ్.జి బ్యాంక్ లింకేజి పైన సమీక్షా సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులు హాజరు కావడం జరిగింది. ఫైనాన్షియల్ సంవత్సరం 2023 -24 సంవత్సరానికి 4282 సంఘాలకు రూ.267.99/ కోట్లు వడ్డీ లేని రుణాలు ఇచ్చినందుకు జిల్లా కలెక్టర్ బ్యాంక్ అధికారులను అభినందించారు. అదేవిధంగా 2024-25 సంవత్సరానికి ప్రభుత్వం 5875 సంఘాలకు రూ.320.41/ కోట్లు లక్ష్యంగా ఇవ్వడం జరిగింది. అందుకు గాను ఇప్పటి వరకు 431 సంఘాలకు రూ.39.66/- కోట్లు ఇవ్వడం జరిగింది. రాబోయే రోజుల్లో మహిళా సంఘాలకు విరివిగా వ్యవసాయ అనుబంధ, ఎంటర్ ప్రైసెస్ కి ఎస్ హెచ్ జి బ్యాంక్ లోన్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సూచించారు. బ్యాంక్ అధికారులతో మహిళా సంఘాల సమస్యల గురించి అడిగి తెలుసుకొన్నారు. ఎన్.పి.ఏ ను తగ్గించాలని డి ఆర్ డి ఓ అధికారులకు సూచించారు. ఇట్టి సమావేశమునకు జిల్లా కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డిఆర్డిఓ ఉమాదేవి, అడిషనల్ డిఆర్డిఓ భీమయ్య, ఎల్డిఎం కౌశల్ కిషోర్ పాండే, అసిస్టెంట్, ఎల్డిఎం సాయి కుమార్, డీపీఎం లు బాష్యనాయక్, రాములు, వివిధ బ్రాంచ్ మేనేజర్లు పాల్గొన్నారు.

## రుణమాఫీతో రైతుల జీవితాల్లో వెలుగులు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి**



**ఉప్పునుంతల,జులై 18 ప్రభాతవార్త :** రైతు రుణమాఫీ ఏకకాలంలో రెండు లక్షల వరకు మాఫీ చేయడం చారిత్రాత్మకమైన విజయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి అన్నారు. గురువారం లక్ష వరకు రైతు రుణమాఫీ ప్రకటిస్తూ రైతుల ఖాతాలో జమచేసి రైతుల కళ్ళలో వెలుగు నింపింది. తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందన్నారు. గతంలో రైతులు కనీసం ఎరువులు, విత్తనాలు సకాలంలో సరఫరా చేయలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో తెలంగాణ రైతాంగం ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆయన అన్నారు. రైతుబంధు పేరుతో వేల కోట్ల రూపాయలు సద్వినియోగం చేసి ఎకరాల కొద్ది వ్యవసాయం భూమి కలిగి సొంత పార్టీ నేతలు ఆర్థికంగా బలపడ్డారన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని అందులో భాగంగానే ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రెండు లక్షల రుణాన్ని మాఫీ చేసిందన్నారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతున్న అప్పులు వెంటాడుతున్న రైతుల సంక్షేమం కోసం ఆ భారాన్ని సైతం లెక్కచేయకుండా రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడిందన్నారు.

## భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి పూజలు

**ఖానాపూర్ ఊర చెరువుకు పూజలు**

**బిజినపల్లి,జులై 18 ప్రభాతవార్త :** తొలి ఏకాదశిని పురస్కరించుకొని ఖానాపూర్ గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో పాడి పంటలతో జీవించాలని ఖానాపూర్ ఊర చెరువులో గ్రామస్తులు గురువారం పూజలు నిర్వహించారు. ఊర చెరువు తూము వద్ద ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. అనంతరం భజనలు, కీర్తనలతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించి వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు, అర్చనలు నిర్వహించి గ్రామస్తులకు తీర్థ ప్రసాద, వరద పాయసాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కావలి వెంకటయ్య, మిద్దె యాదయ్య, సింహారెడ్డి, హనుమంత్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, నటల బాలస్వామి, వరదాచారి, రవి, నారాయణ, జయరాములు, కోటయ్య, ఆంజనేయులు, గౌండ్ల సుధాకర్, ఎడ్ల శ్రీశైలం ఉన్నారు.

## ఆశ వర్కర్లకు కనీస వేతనం అమలుపరచాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 18 ప్రభాతవార్త :** తెలంగాణ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ (ఆశా యూనియన్) సిఐటియు మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి డిఎంహెచ్ఓ డా. కృష్ణ, కలెక్టర్ ఏఓ శంకర్‌కు వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. అనంతరం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చేరుకుని ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డికి, ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, ఉపాధ్యక్షులు వర్ధగాలన్న, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన, ఉపాధ్యక్షురాలు యాదమ్మ, పద్మ కలిసి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు అమలు పరచాలని, పెరుగుతున్న ధరలకనుగుణంగా పారితోషికాలు 18 వేలకు పెంచి ఫిక్స్ వేతనం అమలు పరచాలని కోరారు. ఆశాలకు ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు అమలు పరచాలని, ఆశాలను ఎఎన్ఎంగా జిఎఎన్ఎంగా ప్రమోషన్స్ సౌకర్యం కల్పించి, వెయిటేజ్ మార్కులు వెంటనే నిర్ణయించాలని కోరారు. ఆరు నెలల పిఆర్‌సి ఏరియార్స్ వెంటనే చెల్లించాలని, 2022,23,24 సంవత్సరాల లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని, 2024మార్చి 3నుండి 5 వరకు మూడు రోజుల పల్స్ పోలియో డబ్బులు చెల్లించాలని, అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన డబ్బులు వెంటనే ఇవ్వాలని, టెన్త్, ఓపెన్ ఇంటర్, ఇంటర్, డిగ్రీ, టెట్, గ్రూప్ 1, గ్రూప్ 2 తదితర ఎగ్జామ్స్ సందర్భంగా ఆశాలకు వేస్తున్న డ్యూటీలకు డబ్బులు చెల్లించాలని కోరారు.

## హీర్యానాయక్‌కు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాళి



**జడ్చర్ల,జులై 18 ప్రభాతవార్త:** జడ్చర్ల మండలం పెద్ద అదిరాల రామస్వామి గుట్ట తండాలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, మా జీ ఎఎంసి డైరెక్టర్ హిర్యానాయక్‌కు మాజీ మంత్రి, బి ఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు సి.లక్ష్మారెడ్డి నివాళులర్పించారు. బాధిత కు టుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చా రు. పార్టీ పరంగా అండగా ఉంటామంటూ ధైర్యం చెప్పారు. ఆయన వెంట మాజీ గిరి జన కార్పొరేషన్ ఛైర్మన్ వాల్యానాయక్, మాజీ జడ్పీ వైస్‌ఛైర్మన్ కొడుగల్ యాద య్య, సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, పిఎసిఎస్ ఛైర్మన్ సుదర్శ న్‌గౌడ్, నాయకులు లక్ష్మయ్య, ఇమ్ము, శ్రీకాంత్, మాజీ ఎంపిపి లక్ష్మణ్ నాయక్ ఉన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**చిన్నచింతకుంట, జులై 18 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న హామీలో భాగంగా లక్ష రూపాయల రుణమాఫీ చేస్తూ రైతుల ఖాతాలో జమ చేయడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ముచ్చింతల గ్రామంలో రైతు సంబరాల్లో భాగంగా బస్టాండ్ కూడలిలో సీఎం రేవంత్, ఎమ్మెల్యే జిఎంఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మురళియాదవ్, పారీట నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మడేలయ్య ఉత్సవాలు

**కొల్లాపూర్,జులై 18 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మడేలయ్య స్వామివారి ఉత్సవాలను డప్పు వాయిద్యాలతో ఘనంగా కొల్లాపూర్ పురవీధులలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ పట్టణ రజక సంఘం అధ్యక్షుడు తిప్పరాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మడేలయ్య స్వామిని రజక వృత్తిదారులు తమ కుల దైవంగా భావించి ప్రతి ఏటా రజక వృత్తిదారులందరు కలిసి భక్తి శ్రద్ధలతో పూజించి డప్పు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా కొల్లాపూర్ పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో రజక సంఘం గౌరవ అధ్యక్షులు టి. నరసింహ, సత్యనారాయణ, కె. స్వాములు, బెక్కెం వెంకటస్వామి, ఆర్. శివశంకర్, కార్యదర్శి పరశురాముడు, కోశాధికారి శేఖర్, ఉపాధ్యక్షులు జగదీష్ పాల్గొన్నారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

**రాజాపూర్,జులై 18 ప్రభాతవార్త :** సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ హామీలో భాగంగా గురువారం రూ.లక్ష వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడం పట్ల రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ గ్రామ జాతీయ రహదారి సమీపంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి రైతుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని, రైతులకు మేలు జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. క్షీరాభిషేకం చేసిన వారిలో గిరిజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు ఉన్నారు.

## రైతు పక్షపాత ప్రభుత్వం మాది

మక్తల్,జులై 18 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముమ్మాటికి రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతులను అన్ని విధాలుగా ఆదుకుని వారిని అభివృద్ధిలోకి తీసుకురావడమే ప్రభుత్వ ధ్యేయమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం సాయంత్రం కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో దేవరి మల్లప్ప, గవినోళ్ల గోపాల్‌రెడ్డి, గణేష్‌కుమార్, కోళ్ల వెంకటేష్, రవికుమార్, రహీం పటేల్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రుణమాఫీతో రైతుల్లో రెట్టింపు ఉత్సాహం

### రైతు వేదికల వద్ద వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు సంబరాల్లో పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ



రైతులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**ఉప్పునుంతల,జులై 18 ప్రభాతవార్త :** వరంగల్ డిక్లరేషన్, అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు రూ. 2 లక్షల రైతు రుణమాఫీ ప్రకటించి రైతులల్లో ఉత్సాహాన్ని నింపడం జరిగిందని అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మధ్యాహ్నం స్థానిక పోచమ్మ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను రాజుగా చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. మడమ తిప్పని మహానాయకుని ఆదర్శంగా తీసుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైతు రుణమాఫీ చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన ఏకంగా 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు విమర్శలు చేయడం మాని ప్రభుత్వం సహకరించాలని సూచించారు. అనంతరం రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారిణి గద్వాల సునిత ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఏక కాలంగా లక్ష వరకు రుణమాఫీ అందజేసి రైతు కన్నీళ్లను తుడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే బాటలో ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో రాహుల్‌గాంధీ వరంగల్‌లో జరిగిన రైతు భరోసా బహిరంగ సభలో రైతులకు ఏకకాలంలో రైతులకు పంట రుణాలు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ అందిస్తామని హామీ ఇచ్చి హామీ నిలబెట్టుకోవడంతో మండల రైతాంగం రెట్టింపు ఉత్సాహంతో హర్షం వ్యక్తం చేశారు. రైతు వేదికలో సాయంత్రం 4 గం.లకు దృశ్య శ్రావణం ద్వారా రైతాంగాన్ని ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. సీఎం ప్రసంగాన్ని రైతులు, మండల నాయకులు, అధికారులు తిలకించారు. కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, మండల నాయకులు కట్ట అనంతరెడ్డి, తిప్పర్తి నరసింహారెడ్డి, మాజీ జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ మడ్డు నరెందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, తహసిల్దార్ శ్రీకాంత్, ఎంపిడిఓ వేణుగోపాల్, మండల వ్యవసాయశాఖ అధికారులు, సింగిల్ విండో సీఈఓ రవిందర్‌రావు, ఎపిజివిబి బ్యాంకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అతిపెద్ద వేడుక..రుణమాఫీ పండుగ

### రైతుల ఖాతాల్లో రుణాలు.. దేశ చరిత్రలో అరుదైన ఘట్టం



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

**బిజినేపల్లి,జులై 18 ప్రభాతవార్త :** ఈ దశాబ్దపు అతిపెద్ద వేడుక రైతన్న రుణమాఫీ పండగానే అని ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. పాలెం రైతువేదికలో గురువారం రుణమాఫీ సంబరాల్లో విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రుణమాఫీ పండగలో భాగంగా మొక్కనాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట మేరకు నిజం చేస్తూ రైతాంగానికి రుణమాఫీ చేసినట్లు చెప్పారు. తొలి విడతలో భాగంగా లక్ష రుణం మాఫీ అవుతుందని, ఈ నెలాఖరుకు ఒకటిన్నర లక్షల రూపాయల రుణమాఫీ అవుతుందన్నారు. రైతన్న ఈ ప్రభుత్వంలో ఎక్కడ అధైర్యపడాల్సిన అవసరం లేదని మన ప్రజా ప్రభుత్వంలో సకల జనహితంగా ప్రగతి పథంతో ముందుకు సాగుతామన్నారు. మూడు దశల్లో రుణాల మాఫీకి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఆగస్టు 15లోపు రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందని చెప్పారు. దేశంలోనే తెలంగాణ ప్రభుత్వంతో పోటీపడేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట ఇస్తే మడమ తిప్పని వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలా ముందుకు సాగుతున్నారని అన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 3610 రైతులకు 81.74 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయన్నారు. దేశ చరిత్రలోనే రైతుల రుణమాఫీ పథకం అతి గొప్ప కార్యక్రమమని ఈ పథకం గొప్పతనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు రైతాంగానికి ఈ పథకం గొప్పతనాన్ని తెలియజెప్పాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడిఏ రమేష్‌బాబు, మండల వ్యవసాయ అధికారి నీతిరెడ్డి, పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి, మాజీ ఎంపిపి రాములు, మాజీ సర్పంచ్‌లు గంగనమోని తిరుపతయ్య, అమృతరెడ్డి, మస్కూరి అవంతి, శంకర్, నరెందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, దేవరకొండ రామచందర్, ముక్తార్‌పాషా, లేట్ల వెంకట్, పులిదండ నగేష్, ఈశ్వర్, ఈర్ల శ్రీకాంత్, నజీర్ పాషా, ఆయా గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆగస్టు 15లోపు వందశాతం రుణమాఫీ: ఎమ్మెల్యే కసిరెడ్డి



సంబురాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి, నాయకులు

**కల్వకుర్తి, జూలై 18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేశారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణం లోని క్యాంప్ కార్యాలయంలో పాలమూరు చౌరస్తాలో సీఎం రేవం త్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు గృహ జ్యోతి, ఉచి త బస్సు ప్రయాణం, పది లక్షల ఆరోగ్య శ్రీ, రుణమాఫీ ఆరు గ్యారెం టీ ఒక్కొకటిగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రుణమాఫీ ఆగస్టు 15లోపు రూ.2లక్షల రుణమాఫీ 3దశల్లో మాఫీ చేయడం జ రుగుతుందన్నారు. మొదటి విడతగా రూ.1లక్ష, 2వ విడత రూ.1.50 లక్షలు, చివరగా రూ.2లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు రుణమాఫీ చేయకుండా గడిపిందని, ఇచ్చిన హామీలు మాట నిలబెట్టుకోవడం తప్ప కాంగ్రెస్ మాట తప్పదన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో బాణసంచా కాల్చి బైక్ ర్యాలీ నిర్వహించి పాలమూరు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మాట తప్పని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చిత్రపటాలకు రైతుల క్షీరాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

**బాలనగర్,జులై 18 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అన్నదాతలకు రైతు రుణమాఫీ చేస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పినట్లుగానే ముందుగా రైతుల అకౌంట్లో డబ్బులు వేశారని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్టశంకర్ నాయక్ అన్నారు. రేవంత్‌రెడ్డి రైతుల అకౌంట్‌లో డబ్బులు వస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు వెంటనే రాజీనామా చేసి చిత్తశుద్ధి చాటుకోవాలని సవాల్ విసిరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుబందు పేరిట సంపన్న వర్గాలకు దోచి పెట్టారని, అదేవిధంగా పావలా వడ్డీ రుణాలు రైతులకు ఇస్తామని మోసం చేశారని అన్నారు. తెలంగాణ రైతుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో రైతులకు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు పూర్తిగా వారి ఖాతాల్లో వేయడం ఖాయమని అన్నారు. బాలానగర్ మండలంలోని అన్ని గ్రామాలలో రైతన్నలు సంబరాలలో మునిగిపోయారని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం బాలానగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి చిన్నరేవల్లి గ్రామంలో జరిగిన రైతన్నల సంబరాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్నాం : ఎమ్మెల్యే వాకిటి




సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే వాటికి

మాగనూరు,జులై 18 ప్రభాతవార్త : ప్రభుత్వం రైతన్నలకు అండగా ఉంటుందని రైతుల ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా ఉండాలని, రైతన్నల కష్టాలను ఎల్లవేళలా తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. రుణమాఫీ సందర్భంగా మాగనూరులో రైతులతో కలిసి ఎమ్మెల్యే సంబురాల్లో పాల్గొనా న్నరు. సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, లక్ష్మి నరసింహ ఆలయం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, వాకిటి శ్రీను, సత్యప్ప, రాజు, ఆనంద్, శేఖర్, ఉజ్జల కృష్ణయ్య పాల్గొన్నారు.

## దివిటిపల్లి రైతు వేదికలో సంబరాలు

### పాల్గొన్న మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 18 ప్రభాతవార్త : రైతు పంట రుణ మాఫీకి రాష్ట్ర ప్రభుత్వం గురువారం లక్ష రూపాయల లోపు రుణాలు మాఫీ చేయడం చాలా సంతోషంగా ఉందని మహ బూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్నారు. మహ బూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని దివిటిపల్లి రైతు వేదిక వద్ద రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అందించిన సందేశాన్ని వినిపించారు. ఆరు గ్యారంటీల్లో అత్యంత ముఖ్యమైన రైతు రుణమాఫీ అమలు చేసుకోవడం శుభదాయకమని ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనంతరం రైతుల సమక్షంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ సంబరాలు నిర్వహించారు. అనం తరం సీఎం చిత్రపటానికి రైతులు క్షీరాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. క్షీరాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ, ఎఓలు ఏఈఓలు, స్థానిక రెవెన్యూ అధికారులు ఎదిర శివశంకర్, ఎండి అబ్దుల్ హక్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## అమ్మ ఒడి.. అంగన్ వాడి బడి..

ఉప్పునుంతల,జులై 18 ప్రభాతవార్త : అంగన్‌వాడి కేంద్రాలు అమ్మ ఒడి లాంటివని చిన్నారులను శారీరక మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బిపాషా అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల అంగన్‌వాడి కేంద్రంలో అమ్మమాట అంగన్‌వాడి బాట అనే కార్యక్రమంలో భాగంగా తల్లులతో సమావేశమయ్యారు. రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లల తల్లుల ఇంటింటికి వెళ్లి వారితో తమ పిల్లలను అంగన్‌వాడి కేంద్రాలలో చేర్పించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు పద్మ, భార్గవి, సరస్వతి పాల్గొన్నారు.

## కేటీదొడ్డిలో రైతుల సంబురాలు

కెటిదొడ్డి,జులై 18 ప్రభాతవార్త: రైతుల రుణమాఫీ నిధుల విడుదల సందర్భంగా గురువారం సాయంత్రం రైతులతో సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కెటిదొడ్డి మండల పరిధిలోని మైలగడ్డ గ్రామ రైతువేదికలో మండల వ్యవసాయ అధికారిణి మహాలక్ష్మి ఆధ్వర్యంలో విడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఏఈఓలు,రైతులు పాల్గొన్నారు. నాయకులు గోపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏక కాలంలో రుణమాఫీ చేస్తున్నందుకు రైతుల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, ఏఈఓలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

కోయిల్‌కొండ,జులై 18 ప్రభాతవార్త : ఇచ్చిన మాట ప్రకారం ఏక కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకోవడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.రవిందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.విద్యాసాగర్‌గౌడ్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని ఎంపిడిఓ కార్యాలయం నుంచి రైతులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరై స్వామి వివేకానంద చౌరస్తా వరకు ర్యాలీ చేపడుతూ ఘనంగా రైతు సంబరాలు జరుపుకున్నారు. స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నేతలు క్షీరాభిషేకం చేశారు. అనంతరం రైతు వేదిక దగ్గర సీఎం కాన్ఫరెన్స్‌లో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ గార్లపాడు నరసింహారెడ్డి, పెర్కివీడ్ సత్యపాల్‌రెడ్డి, తిరుమలోనిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు సురెందర్‌రెడ్డి, నాయకులు వేముల జగన్‌గౌడ్, పిట్ల శేఖర్, ఎం. రామస్వామి, సంగనోనిపల్లి యాదయ్య, చెన్నారెడ్డి, రవినాయక్, ఎం.రామునాయక్, అంకిళ్ల సంపత్, గౌస్, గార్లపాడు, మల్లికార్జునగౌడ్, కానాయపల్లి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## ఈనెల 30 వరకు ఉచిత శిక్షణ

**గద్వాల ప్రతినిధి జులై 18 ప్రభాతవార్త:** గద్వాల జిల్లాలో ప్రథమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 18 నుండి 30 సంవత్సరాల వయసు గల అభ్యర్థులకు 30 రోజులు ఎలక్ట్రీషియన్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఉపాధి కల్పన అధికారి డాక్టర్ ప్రియాంక ఒక ప్రటనలో తెలిపారు. పదవతరగతి, ఇంటర్, డిగ్రీ , ఎలక్ట్రిషియన్ ఐటిఐ ఎలక్ట్రీషియన్ ఇతర చదివిన వారు అర్హులు అని, శిక్షణ పూర్తి చేసిన వారికి ఎన్ఎస్‌డిసి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని తెలిపారు. వివరాలకు 6303430789, 7671844901 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

## వృద్ధురాలికి అండగా నిలిచిన బీఎస్పీ పార్టీ నాయకులు

మక్తల్ టౌన్,జులై 18 ప్రభాతవార్త : గురువారం మక్తల్ మండలం మంతన్‌గోడ్ గ్రామానికి చెందిన లింగమ్మ అనే వృద్ధురాలికి బిఎస్పీ పార్టీ నాయకులు దుస్తువులు, ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీనాయకులు దశరథ్‌కుమార్ అడ్వకేట్ మాట్లాడుతూ మానవసేవే మాధ సేవని ప్రతి ఒక్కరూ ఒకరికి సాయం చేస్తూ ఉండాలని అప్పుడే సమాజంలో ప్రేమ ఆప్యాయత ఉంటుందని తెలిపారు. అలాగే ప్రజలకు ఎప్పుడు కష్టం వచ్చినా బీఎస్పీ పార్టీ అండగా ఉంటుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల బిఎస్పీ పార్టీ నాయకులు గువ్వల శివరాజ్,దినేష్, రాజు, సురేష్, లంబాడి ఆంజనేయులు, సంజీవ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రైతన్నల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చిన్నచింతకుంట,జులై 18 ప్రభాతవార్త : రైతన్న సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వమని సింగిల్ విండో ఛైర్మన్లు సురెందర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు సంబరాలు కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలనుంచి విచ్చేసిన రైతన్నలకు సీఎం రేవంత్‌రెడ్డి సందేశాన్ని వినిపించారు. మాట ఇస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రైతన్న సంక్షేమం కోసం పాటుపడే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. మండలంలో 4,275 మందికి రుణాలు తీసుకున్న రైతులకు వారి ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమవుతాయని మండల వ్యవసాయాధికారి రాజేష్‌కన్నా తెలిపారు. సమావేశంలో మండల తహసిల్దార్ కృష్ణయ్య, ఏఈఓలు రాజేష్, తిరుపతయ్య, అనిల్‌కుమార్‌రెడ్డి, శ్రీజ, సంతోష్, శ్యాంసోన్, గణేష్ పాల్గొన్నారు. అనంతరం రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నేతలు పురవీధుల గుండా ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ కూడలిలో బాణాసంచా పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఎన్.వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరెందర్‌రెడ్డి, మాజీ మండల కో ఆపరేషన్ సభ్యులు మహమూద్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, హనుమంతురెడ్డి, గూడూరు శేఖర్, ప్రతాప్, వజీర్‌బాబు, బత్తుల బాలరాజ్, జాకీర్, నాగరాజు, మల్లారెడ్డి, ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## సారూ...శానా సంతోషం అయితుంది..

### రుణమాఫీపై వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మహిళా రైతు



సీఎంతో మాట్లాడుతున్న మహిళా రైతు రాములమ్మ

**కొల్లాపూర్, జులై 18 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తనకు 60 వేల రూపాయలు రుణమాఫీ చేయడంతో కొల్లాపూర్ మండలం రామాపూర్ గ్రామానికి చెందిన రైతు వసంతాపూర్ రాములమ్మ సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని రామాపురం గ్రామ రైతు వేదికలో రైతులతో కలిసి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులు, రైతులు పాల్గొన్నారు. రామాపురం గ్రామ మహిళా రైతు వసంతాపురం రాములమ్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వం రుణమాఫీలో భాగంగా తనకు 60 వేల రుణమాఫీ అయినందున సంతోషం వ్యక్తం చేశారు. రుణమాఫీ చేసి తనను ఆదుకున్న ముఖ్యమంత్రి, మంత్రులకు ఆమె విడియో కాన్ఫరెన్స్ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. తనకు ఉన్న ఒక ఎకరం పొలంలో వరి, వేరుశనగ సాగు చేస్తున్నట్లు రాములమ్మ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రామాపురం రైతు వేదిక నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. దీంతో రైతు వేదికలోని రైతులందరూ చప్పట్లతో అభినందించారు.

## సైబర్ క్రైమ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం



అవగాహన కల్పిస్తున్న సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం

**వనపర్తి ప్రతినిధి, జులై 18 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్, ఐపీఎస్ ఆదేశానుసారం వనపర్తి జిల్లా సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం ఆధ్వర్యంలో గోపాల్పేట మండలం ఎదుల గ్రామంలో రైతు వేదిక నందు సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఇట్టి సదస్సులో సైబర్ క్రైమ్ అవేర్నెస్ గురించి సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం డిఎస్పి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్థులు ఏదో బ్యాంకు పేరిట వాట్సాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు, పిక్చర్ బ్యాంకు లోగోతో వాట్స్ యాప్ లో ఏపికె ఫైల్స్ పంపిస్తున్నారు. దీన్ని మనము యాక్సెప్ట్ చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కి వెళ్లిపోతుంది, అంతేకాకుండా మన కాంటాక్ట్స్ లో ఉన్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్తున్నది. దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే, ఫోన్ పే యూపీఐ డబ్బులు దోచేస్తున్నారు. ఏదయినా ఏపీకే ఫైల్స్ వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదన్నారు. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కి కాల్ చయాలని సూచించారు. కార్యక్రమంలో గోపాల్‌పేట్ ఎస్సై హరిప్రసాద్, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ విజయ్ పాల్గొన్నారు.

## ఉద్యోగికి ఘన సన్మానం



లహరిని సన్మానిస్తున్న గౌడ కులస్తులు

**కొత్తకోట జులై 18 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం అమడబాకుల గ్రామానికి చెందిన పలుస పెద్దయ్య గౌడ్ కుమార్తె లహరి ప్రభుత్వ డిగ్రీ లెక్షరర్ గా ఉద్యోగం సంపాదించినందున అమడబాకుల గ్రామ గౌడ సంఘం సభ్యులు, మాజీ జిల్లా వైస్ చైర్మన్ వామన్ గౌడ్ అధ్యక్షతన లహరిని ఘనంగా సన్మానించారు. కుల సంఘం సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని లహరిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వామన్ గౌడ్ మాట్లాడుతూ మన గ్రామానికి చెందిన ఒక పేదింటి అమ్మాయి ఉమ్మడి జిల్లా మొత్తంలో ఉన్న ఒకే ఒక్క ఉద్యోగం సాధించడం పట్ల మన గ్రామానికి గౌరవం వచ్చిందని మన గ్రామ విద్యార్థులు లహరిని స్ఫూర్తిగా తీసుకొని పోటీ పడి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కొత్తకోట గౌడ సంఘం సభ్యులు, గ్రామస్తులు సెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లను బిసీ -ఏకు మార్చాలి



తహశీల్దార్ కు వినతిపత్రం ఇస్తున్న ముదిరాజ్‌లు

**కొత్తకోట జులై 18 ప్రభాతవార్త :** రాష్ట్ర ముదిరాజు సంఘము పిలుపు మేరకు మదనాపురం మండల ముది రాజులు బిసిడి నుండి బిసిఎ గ్రూపుకు మార్చాలని కోరుతూ తహశీల్దార్ అబ్రహంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ బడ్జెట్లో ముదిరాజు కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి 1000 కోట్లు ఆ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని కోరారు. ముదిరాజులను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుందని మండిపడ్డారు. ఆర్థికంగా, రాజకీయంగా ఈ ప్రభుత్వాలు ఎదగనియడం లేదని అన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ముదిరాజులకు న్యాయం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజు సంఘము అధ్యక్షుడు ఆంజనేయులు, వెంకటస్వామి, అజ్జకొల్లు మాజీ సర్పంచ్ బ్రహ్మమ్మ సత్యం, చింతకాయల శ్రీను, వి. శ్రీనివాసులు, వి.రంగన్న, దొరబాబు, రాములు, శివరాములు, వెంకటేష్, గాండ్ల రాము, ధారమోని శాంతన్న, నరేందర్, చుక్క శ్రీను, మొగలి, బంగ్ల కృష్ణ, డబ్బా కృష్ణ, గిరిబాబు, అంజి, వెంకటేష్, ఏ రాములు, పి. వెంకటేష్, గుగిల్ల రాములు తాతయ్య, విష్ణు, దాసరి రమేష్, రంగం కురుమూర్తి పాల్గొన్నారు.

## బ్యాంకు లావాదేవీలపై అప్రమత్తంగా ఉండండి

### సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాంబాబు

కొత్తకోట జులై 18 ప్రభాతవార్త : బ్యాంకు లావాదేవీల పై ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్థులు ఏదో బ్యాంకు పేరిట వాట్స్ యాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు పిక్చర్ బ్యాంకు లోగోతో వాట్స్ యాప్ ఎపికె ఫైల్స్ పంపిస్తున్నారని తెలిపారు. దీన్ని మనము ఒకే చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కి వెళ్లి పోతుందని తెలిపారు. అంతేకాకుండా మన కాంట్రాక్ట్‌లో ఉన్న ప్రతి ఒక్కరికి మేసేజ్ వెళ్తుందని దీనీ ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్‌పే, ఫోన్‌పే, యూపిఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారని తెలిపారు. ట్రేండింగ్‌లో ఉన్న టాపిక్ ద్వారా ఎపికే ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారని అందుకు బ్యాంక్ ఖాతాదారులు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏదయినా ఎపికే ఫైల్స్ వస్తే మీరు ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చెయ్యకూడదని మీ వాట్స్ యాప్ పనిచెయ్యకుంటే వెంటనే రిఇన్స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ రిపోర్ట్ చేయండని చెప్పారు. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చేయ్యకుండా 1930కి కాల్ చేయాలని తెలిపారు.

## పాన్‌గల్‌లో రైతు సంబరాలు



పాన్‌గల్ రైతు వేదికలో నాయకులు, రైతుల సంబురాలు

పాన్‌గల్, జులై 18 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన్న హామీ మేరకు గురువారం లక్ష రూపాయల రుణమాఫీ చేయడంతో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ డిసిసిడి డైరెక్టర్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మాజీ జెడ్పిటిసి రవికుమార్ రైతులతో కలిసి హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి గాంధీ విగ్రహం వరకు ఎద్దుల బండ్ల చే ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ సాగర్, పూల్లా రావు, మాజీ ఎంపీటీసీ హైమావతి, ముంత భాస్కర్ యాదవ్, మధుసూదన్ రెడ్డి, బాలరాజు యాదవ్, దర్గయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవల్లి దవాఖాన సందర్శన

రేవల్లి, జులై 18 ప్రభాతవార్త: రేవల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ చికిత్స పొందుతూ ఉన్న వారిని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు. రోగులకు డాక్టర్ లు అందుబాటులో ఉంటున్నారా లేదా అరా తీస్తూ పెషంట్లకు బోజన సౌకర్యం అందుతుందా లే దా ప్రభుత్వ హాస్పటల్ బిల్డింగ్ పెచ్చులు ఊడి పోవడానికి పరి శీలించిన అనంతరం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నిధులు అభి వృద్ధి చేస్తామన్నారు. ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్యశీలారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు, చిన్నారెడ్డి, మిద్దె రాములు అలియాస్ స్వామి, రేవల్లి మండల కేంద్రంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాది రైతు సంక్షేమ ప్రభుత్వం

### ఐక్యంగా అమరచింత మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం: మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

### రైతు సంబరాలకు హాజరైన పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్

అమరచింత జులై 18 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతుల కళ్ళలో ఆనందరం చూడడానికే ఎన్నికలలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ దక్కిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికలలో రెండు లక్షల రుణమాఫీ హామీ అమలైన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పిలుపుమేరకు గురువారం అమరచింత మండల కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహం నుండి యూనియన్ బ్యాంక్ వరకు ఎద్దుల బండ్లపై ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్ , డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ ర్యాలీ నిర్వహించి యూనియన్ బ్యాంక్ దగ్గర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. గత టిఆర్ఎస్ పాలనలో రైతులకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన రైతులకు రుణమాఫీ అమలు చేయకుండా రైతుల శాపం తగిలి టిఆర్ఎస్ ప్రభుత్వం పాతాళ గంగలో కలిసిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.31 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసి దేశ చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా ఉందన్నారు. అలాగే అమరచింత మండలంలో పాఠశాలల అభివృద్ధి కోసం రెండు కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అమరచింత పట్టణంలో జూనియర్ కళాశాల, పాలిటెక్నిక్, వచ్చే విద్యా సంవత్సరానికి ప్రారంభిస్తామని వారు అన్నారు. గత టిఆర్ఎస్ పాలకుల వల్ల మస్తీపూర్ క్రాస్ రోడ్ నుండి జూరాల ప్రాజుక్టు వరకు రోడ్డు పనులు చేపట్టకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పద్దారని కాంగ్రెస్



అమరచింతలో రైతు సంబరాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీహరి

ప్రభుత్వం హాయంలో జూరాల ప్రాజుక్టుకు బీటీ రోడ్డు వేశామని మండలంలోని అన్ని గ్రామాలకు రోడ్డు వేస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి పార్టీలకతీతంగా కలిసి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పోసిరి విష్ణు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, తౌఫిక్ మస్తిపురం సత్యన్న, కురుమూర్తి, శ్రీనివాసులు, బీసీ రెడ్డి, వెంకటయ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### బైక్ ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఆత్మకూర్, జులై 18 ప్రభాతవార్త: ప్రభుత్వం రైతుల సంక్షే మమే ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. రాష్ట్ర చరిత్రలోనే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన విషయాన్ని ప్రజలు,రైతులు గుర్తించాలని అందులో భాగంగానే మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ వేయడం జరిగిందని ఆగష్టు 15 లోపుగా 2 లక్షల రూపాయల మేర రైతుల రుణాలను మాఫీ చేసి రైతును రాజుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు. అంతకు ముందుగా పట్టణంలోని గాంధీ చౌరస్తాలో రైతు సంబరాలలో పాల్గొని పట్టణ పురవీధుల గుండా బైక్ ర్యాలీ ప్రారంభించి కార్యకర్తలతో కలసి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కలియతిరి అనంతరం పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే క్షీరాభిషేకం నిర్వహించారు. రాబోయే కాలంలో రైతును తల ఎత్తుకొని బతికే విధంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని రాస్తున్న ఖరీఫ్ సీజన్‌లో రైతులకు రూ.500 బోనస్ చెల్లించేందుకు కూడా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగలి గంగాధర్ గౌడ్, రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక విభాగం చైర్మన్ నాగరాజుగౌడ్, మఖ్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తులసి రాజు యాదవ్, ఆత్మకూరు మం డలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మండల అధ్య క్షులు రహమతుల్లా కాంగ్రెస్ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు, గణేష్ గాలి పంపు శ్రీనివాసులు, వెంకటన్న పాల్గొన్నారు.



## మొదటి విడత లక్ష రూపాయల రుణమాఫీ

### రైతులతో టెలీ కాన్ఫరెన్స్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి

వీపనగండ్ల జులై 18 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ చేయడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రైతులకు తెలిపారు. గురువారం నాడు టెలి కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి వీపనగండ్ల రైతువేదికలో మండల రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన సందేశాన్ని రైతులకు వినిపంచారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు డా కేశ్వర్ గౌడు, ఏఈఓ వీపనగండ్ల రజిత వ్యవసాయ అధికారులు పాల్గొని సందేశాన్ని రైతులకు వినిపించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులతో పాటు రైతు బంధు అధ్యక్షుడు మాజీ ఎత్తం కృష్ణయ్య, మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు రావుల నారాయణరెడ్డి, సంగినేనిపల్లి మాజీ ఎంపీటీసీ ఇంద్రకంటి వెంకటేష్, వీపనగండ్ల మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, రవీందర్ రెడ్డి, రఘునాథరెడ్డి, విష్ణు, రాజు, మహేష్ నాయుడు పాల్గొన్నారు.

## ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం

### ఎమ్మెల్యే మేఘారెడ్డి

రేవల్లి, జులై 18 ప్రభాతవార్త : మండల పరిధిలోని గౌరిదెవిపల్లి సమీపంలో ఉన్న గుడిపల్లి రిజర్వాయర్ రెండు రోజుల్లో గుడిపల్లి రిజర్వాయర్ నుంచి నీటి విడుదల చేసే అవకాశం ఉందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. అంతకన్నా ముందు గురూరం ఆయన మండల కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. అనంతరం వనపర్తి నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని మరో రెండు రోజుల్లో గుడిపల్లి మంచి సాగునీరు విడుదల చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. అనంతరం రిజర్వాయర్ ను సందర్శించారు. ఇప్పటికే ఆల్మట్టి నారాయణాపూర్ గేట్లు ఎత్తడంతో జూరాల ప్రాజెక్టుకు నీరు తడికి భారీగా పెరిగిందని నేడో రేపు జూరాల గేట్లు ఎత్తిన అనంతరం గుడిపల్లి నుంచి సాగునీరు విడుదల అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సాగునీటి పరంగా అన్నదాతలు ఎవరు ఆ ధైర్య పడద్దని అవసరమైతే సొంత నిధులతో కెనాల్కు మరమ్మత్తులు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా గుడిపల్లి రిజర్వాయర్ లో ఉన్న సమస్యలు సంబంధించి ప్రతిపాదన తయారు చేసి ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్యశీల రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, నాయకులు జయపాల్ రెడ్డి, అచ్యుత రామారావు పాల్గొన్నారు.

## రుణమాఫీ సంబరాల్లో రైతులు

వీపనగండ్ల జులై 18 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటించడంతో గ్రామాలలో రైతులు రుణ మాఫీ సంబరాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగినకా ఎద్దుల ర్యాలీ తో సంబరాలు నిర్వహించారు. ఎద్దుల బండ్లకు తోరణాలు కట్టి సీఎం ఫోటోతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఏఈఓ డాకేశ్వర్ గౌడ్, అధికారులు మాట్లాడుతూ 11 గ్రామపంచాయతీలలో 1592 మంది రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ జరిగినట్లు ఆయన తెలిపారు. గ్రామాల వారీగా బొల్లారం 121, కొర్లకుంట 43, వల్లభాపురం 48, గోపాల్దిన్నె 158, పుల్గర్ జర్ల 276, సంగినేనిపల్లి 98, కల్వరాల 219, గోవర్ధనగిరి 170, తూముకుంట 208, వీపనగండ్ల 316 మంది రైతులకు తొలివిడత లక్ష రూపాయల రుణమాఫీ సంబరాలు కల్వరాల గ్రామంలో కూడా నిర్వహించడం జరిగింది. ఈ కాడెద్దుల సంబరాల కార్యక్రమంలో అధికారులతో పాటు నాయ కులు వెంకటస్వామి, అలియాస్ వెంకటస్వామి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, మాజీ నారాయణరెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు మాజీ ఎత్తం కృష్ణయ్య, నక్క విష్ణు, రఘునాథ్ రెడ్డి, బాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య, సంగినేనిపల్లి మాజీ ఎంపీటీసీ ఇంద్రకంటి వెంకటేష్, రవీందర్ రెడ్డి, మునిగొండ గోపి కాంగ్రెస్ పార్టీ, మహిళా జిల్లా నాయకురాలు శ్రీలత రెడ్డి ,మండల కిసాన్ నాయకుడు వంగల వెంకటరెడ్డి, పోతుల వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి, రంగవరం బుచ్చన్న గంగిరెడ్డి, చిన్నారెడ్డి, సంగినేనిపల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఆయకట్టుకు సాగునీరు విడుదల

### నీటిని విడుదల చేసిన కాంగ్రెస్ నాయకులు

కొత్తకోట జులై 18 ప్రభాతవార్త : కొత్తకోట మండలం కానాయపల్లి శంకర సముద్రం నుండి దిగువకు సాగునీటిని కాంగ్రెస్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ శంకర సముద్రం నుండి కొత్తకోటకు వచ్చే సాగునీటిని దేవరకద్ర నుండి కొత్తకోటకు వచ్చే సాగునీటిని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతుల కోసం సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. శంకర సముద్రం వెనకాల ఈ కాల్వ కింద సాగు చేస్తున్న రైతులకు సాగునీటిని వదిలామని తెలిపారు. అలాగే శంకర సముద్రం రైట్ కెనాల్ లిఫ్ట్ మోటార్లు కూడా త్వరలో మరమ్మత్తులు చేపట్టి నిర్వీన్, పాలెం, కనిమెట్ట, రమనంతపురం గ్రామాల రైతులకు సాగునీటిని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేస్తామని తెలిపారు. ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని నిధులు మంజూరైనా వెంటనే నీటిని వదులుతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన పని చేస్తుందని తెలిపారు. భీమా ప్రాజెక్టులు తీసుకొచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇప్పుడు ఆ ప్రాజెక్టుల వల్లే రైతులకు సాగునీరు అందుతుందని చెప్పారు. రైతులకు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంకు చిత్తశుద్ధి ఉందని రెండు లక్షల రుణమాఫీ చేసి చూపించిందని తెలిపారు. రుణమాఫీ విషయంలో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు బోయేజ్, కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి, నరేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, చర్లపల్లి శేఖర్, రాములు యాదవ్ , మోహన్ రెడ్డి నరేందర్ సాగర్, ఆంజనేయులు సాగర్ పాల్గొన్నారు.

## తుమ్మిళ్ల కింద 3రిజర్వాయర్లు నిర్మిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వాయర్ నిర్మాణానికి భూములు ఇచ్చే రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి నష్టపరిహారం పూర్తిస్థాయిలో వచ్చేలా కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ఆర్డీఎస్ ప్రాజెక్టు కింద తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం వందల కోట్లు పెట్టి నిర్మించిన ప్రయోజనం లేకుండా పోయిందని రిజర్వాయర్ల నిర్మాణం లేకపోవడంతో రైతులకు సాగునీరు అందకుండా పోయిందన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆర్డీఎస్ ప్రాజెక్టు కింద శాశ్వత పరిష్కారం కోసంచివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు పోరాటం చశానని ఆ పోరాటంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా మన ప్రాంత సమస్య కోసం అండగా నిలిచారని గుర్తు చేశారు. ఈ నెల 9వ తేదిన జరిగిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూడా సాగునీటి ప్రాజెక్టులపై చర్చ జరిగిందని సమావేశంలో కూడా సాగునీటి ప్రాజెక్టులపై చర్చ జరిగిందని తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కింద కూడా రిజర్వాయర్ల నిర్మాణం ఎప్పుడు ఎందుకు ముఖ్యమంత్రి సిద్దంగా ఉన్నారని వివరించారు. ఈ నేపథ్యంలో త్వరలో మల్లమ్మకుంట రిజర్వాయర్ నిర్మాణ పనులు మొదలు పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి నష్టం లేకుండా రైతులను ప్రభుత్వం ఆదుకునే నష్టపరిహారం చెల్లిస్తుందన్నారు. రిజర్వాయర్లు పూర్తయితే ఆర్డీఎస్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటర్ 40 వరకు చెవి రాయట్టు రైతులకు సాగునీరు అంది రైతులు ఆనందంగా ఉంటారని ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం రైతుల కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## లావాదేవీలపై అవగాహన సదస్సు

వనపర్తి ప్రతినిధి , జులై 18 ప్రభాతవార్త : ఆదాయ పన్ను శాఖ కేంద్రీకృత ప్రాసెసింగ్ కేంద్రం బెంగుళూరు నుండి మోసపూరిత, అనుమానిత లావాదేవీలపై అవగాహన కల్పించేందుకు జులై, 19న వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించనున్నట్లు ఆదాయపు శాఖ అధికారి యం. మనోజ్ కుమార్ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమానికి అడిషనల్ కమిషనర్, ఆదాయపు శాఖ అమిత పరమాత, ఐ.ఆర్.ఎస్ ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు. ఆదాయపు రిటర్ను దాఖాలులో పాటించాల్సి న విధి విధానాలు, నిబంధనలై ఉద్యోగులకు, ఆదాయపు పన్ను చెల్లింపు దారులకు అవగాహన కల్పించనున్నారు.

## చిన్న కడుమూరులో రైతుల సంబరాలు



అమరచింత, జులై 18 ప్రభాతవార్త : రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం వివిధ బ్యాంకులలో రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా గురువారం అమరచింత మండల పరిధిలోని చిన్న కడుమూరు గ్రామంలో రైతు వేదికలో సంబురాలు నిర్వహించారు. డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్‌ఖాన్ హాజరై సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. సీఎం వీసీ ద్వారా అందించిన సందేశాన్ని రైతులు విన్నారు. అనంతరం గ్రామంలో భారీ ఎత్తున బాణాసంచి కాల్చి రైతులు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిన్న కడుమూరు గ్రామ అధ్యక్షులు, ఎం జగదీశ్వర్ రెడ్డి, మహమ్మద్, నరసింహులు గౌడ్, కేబీ వెంకటేష్, బి రాజారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శివుడు, మల్లేష్, రంజిత్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్సై సురేష్

అమరచింత జులై 18 ప్రభాతవార్త : అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ఓ వృద్ధురాలు భిక్షాటన చేస్తూ గత నెల రోజులుగా ఓ హోటల్ గుడిసెలో నివసిస్తుంది. పడిపోయిన పూరి గుడిసెల్లో తల దాచుకున్న వృద్ధురాలిని స్థానిక ఎస్సై సురేష్ గమనించి వృద్ధుల దగ్గరికి వెళ్లి చూడగా ఆమెకు కాలుకు ఇన్ఫెక్షన్ బాధపడుతున్న వృద్ధురాలిని తక్షణమే స్పందించి మున్సిపాలటీ సిబ్బంది సహకారంతో వెంటనే అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే వృద్ధురాలు వనపర్తి జిల్లా అన్నారం గ్రామం నుండి వచ్చినట్లు ఎస్సై సురేష్ తెలిపారు మానవత్వంతో వృద్ధురాలికి సేవ లందించి ఆసుపత్రికి తరలించినటందుకు పట్టణంలో యువ కులు, నాయకులు ఎస్సై సురేష్‌కు అభినందనలు తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెనం శ్రీనివాస్‌రెడ్డి

## ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగండి

### మహబూబ్‌నగర్‌కు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్

### అప్రెంటీస్ షిప్ మేళాలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 18 ప్రభాతవార్త : ఉన్నత లక్ష్యం నిర్ణయించుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలోని ప్రొ॥ జయశంకర్ సమావేశ మందిరంలో జరిగిన అప్రెంటీస్ మేళా 2024 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపికైన పలు ఉద్యోగార్థులకు ఆయన ఎంపిక పత్రాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతపది సంవత్సరాల కాలంలో విద్య, వైద్యం రెండు కూడా మరుగున పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కానీ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్యంపైన ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన చెప్పారు. మీ ప్రతిభకు సరితూగే ఉద్యోగాలు ప్రైవేట్ రంగంలో కూడా ఎన్నో అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకుని వాటిలో మంచి విజయాలు సాధించాలని ఆయన తెలిపారు. సమస్యలు ఏవి ఉన్నా వాటిని పరిష్కరించడానికి నేనే సిద్ధంగా ఉన్నానని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కళాశాల సిబ్బందికి ఆయన సూచించారు. రానున్న రోజుల్లో మహబూబ్‌నగర్‌కు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ అందుబాటులో వస్తుందని, ఇది ఆరంభం మాత్రమేనని ఆయన చెప్పారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఒకేషనల్ జూనియర్ కాలేజీలో జరుగుతున్న ఈ ఉద్యోగ మేళా 2024లో నిర్వహిస్తున్న నిర్వాహకులను, కంపెనీ ప్రతినిధులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ డిఐఇఒ శ్రీధర్ సుమన్, వనపర్తి డిఐఇఒ రాధారాణి, నారాయణపేట డిఐఇఒ సుదర్శన్, గద్వాల నోడల్ ఆఫీసర్ రమేష్, ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్, ఒకేషనల్ జూనియర్ కాలేజీ లెక్చరర్ నందూరి శ్రీనివాస్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతాచారి, లెక్చరర్ నర్సింహ్మారెడ్డి, వివిధ కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులు పాల్గొన్నారు.